# కొమ్ము కోయ నృత్యము

అనాదిగా ఈ నృత్యం సాంప్రదాయబద్ధంగా గిరిజనులలో వస్తోంది. ఈ నృత్యాన్ని తొలకరి రాగానే చేసుకొనే భూమి పండగనాడు విత్తనాలు చల్లుకునేటప్పుడు చేస్తారు. పంటలే మనిషికి జీవనాధారం. పంటలు పండితేనే ఆహారధాన్యాలు లభించేది. ఇంట్లోకి సరిపడా ఆహారధాన్యాలు మిగుల్చుకొని మిగిలిన ఆహారధాన్యలను అమ్ముకొని కావలసిన వస్తువులు కొనుక్కొని గిరిజనులుగానీ, గ్రామీణులుగానీ మనుగడను సాగిస్తూంటారు. ఆ పంటలు పండాలంటే వాతావరణం సరిగ్గా ఉండాలి. వర్షాలు సకాలంలో రావాలి. ఇవన్నీ ప్రకృతి మీద ఆధారపడి ఉన్నాయి. ఇంత విజ్ఞాన శాస్త్రం అభివృద్ధి చెందినా ఇప్పటికీ వర్షాలు లేక పంటలు పండక రైతులు ఏ విధంగా బాధపడుతున్నారో అందరికీ తెలిసిందే. అందుకని పంటలు సరిగ్గా పండాలని దైవాన్ని ప్రార్థిస్తూ వ్యవసాయం మొదలుపెట్టే గిరిజనులు చేసే నృత్యమే కొమ్మకోయ. ఈ నృత్యం గిరిజనులలో అతిప్రాచీనమైన నృత్యము. తరువాత థింసా మొదలైన నృత్యములు వచ్చినవి. పెళ్ళిళ్లకు, పండగలకి కొలువులకు కూడా ఈ నృత్యాన్ని ప్రదర్శిస్తారు.



**ఈ నృత్యానికి ఆహార్యం :**

ఆడవారికి : మోకాళ్ళపైకి గొట్టాడు జాకెట్, కొప్పలు, కొప్పలకు ఈకలు

మగవారికి : పరికీణీలు, కాళ్లకు కంజర్లు, తలమీద కొమ్ములపైన నెమలిపించాలు బుట్టలు ఉంటాయి.

వాద్యాలు : డోల్లు, కొమ్ము బూర

ఖమ్మం జిల్లాలో ఈ నృత్యకళాకారులు ఎక్కువమంది ఉన్నారు. బృందంలో 25 మంది కళాకారులు. అందులో 12 మంది ఆడవాళ్లు, 13 మంది మగవాళ్లు ఉంటారు. ఐదుగురు కొమ్ముబూరావాయించేవారుంటారు. వీరు వారి తాతలదగ్గరనేర్చుకొని వంశపారంపర్యంగా తరతరాలుగా చేయుచున్న నృత్యం. ప్రభుత్వ అభివృద్ధికార్యక్రమాలను కూడా వీరు ప్రదర్శిస్తున్నారు. క్రొత్తవారు కూడా ఈ కళను అభ్యసిస్తున్నారు.